
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
గురువారం 21 ఆగస్టు 2025




అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్రీడలతో ప్రపంచస్థాయి గుర్తింపు

» షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో రూ.275కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తోందని, కొందుర్గు మండలంలో రూ.10కోట్లతో స్టేడియం నిర్మాణం, ఏళ్ల తరబడి వృథాగా ఉన్న షాద్‌నగర్ మినీ స్టేడియంల్వోసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. 2034లో హైదరాబాద్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడలకు విద్యార్థులు ఇప్పటినుంచే సిద్ధం కావాలన్నారు. త్వరలోనే తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి ఐదుగురు క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రతినెలా రూ.5వేల పారితోషకాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఏఎంసీ వైస్ ఛైర్మన్ బాబర్‌ఖాన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, నాయకులు సులోచనాకృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బాలరాజుగౌడ్, కొంకళ్ల చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, అగ్గనూరు బస్వం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నందిగామ, అగస్టు 20(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో పాడి రైతు మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలోని రంగాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన తోట మురళి(34) పశు పోషణతో జీవనం సాగిస్తున్నాడు. వాటికి పశుగ్రాసం కోసం గడ్డి కట్ చేస్తుండగా మిషన్‌కు విద్యుత్ సరఫరా సరిగా అందలేదు. దీంతో సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.



వర్షాలకు అతలాకుతలం

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
కొన్ని చోట్ల కూలిన ఇళ్లు
రహదారులు జలమయం 8

బాల కార్మికులకు విముక్తి
రంగంలోకి దిగిన జాతీయ హెచ్‌ఆర్‌సీ బృందం 7

ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం బుధవారం వేడుకగా జరిగింది. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. గచ్చిబౌలిలోని తాలిమ్‌లో నిర్మించే ఈ సముదాయంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, గండిపేట, రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండనున్నాయి.


రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు

నగర నలువైపులా అభివృద్ధి

ప్రపంచ వేదికగా ఫ్యూచర్ సిటీ

జంట జలాశయాలకు గోదావరి నీళ్లు
మూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం
అంతర్జాతీయ స్థాయిలో కార్యాలయాల నిర్మాణం
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
గచ్చిబౌలిలో సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన


సభకు హాజరైన అధికారులు, ప్రజలు

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే నగర నలువైపులా అభివృద్ధితో పాటు, నగర విస్తరణ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని తాలిమ్‌లో బుధవారం ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. గచ్చిబౌలిలో భవన సముదాయ నిర్మాణాన్ని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ రూ.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో చేపడుతోంది. ఇక్కడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు శేరిలింగంపల్లి, గండిపేట,

మిగతా 7వ పేజీలో...


రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

» చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. ఆయన జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సాంకేతిక రంగం అభివృద్ధికి రాజీవ్‌గాంధీ ఆ రోజుల్లోనే శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు రాజీవ్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని, ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ ఛైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బండారు శైలజాఆగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎం.కృష్ణారెడ్డి ఉన్నారు.



యాచారం మండలం మాల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన డీసీసీబీ బ్యాంక్

చేరువైన బ్యాంక్ సేవలు

» మాల్‌లో డీసీసీబీ ప్రారంభం
» త్వరలో సొసైటీ ఏర్పాటుకు చర్యలు
» హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

యాచారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రైతులకు మెరుగైన సేవలందించడానికి మండలంలోని మాల్‌లో ఇటీవల డీసీసీబీ(డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్)ని బ్యాంక్ ఉన్నతాధికారులు ప్రారంభించారు. అలాగే ఇక్కడ సొసైటీ ఏర్పాటు చేయాలని యాచారం సొసైటీ పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. సొసైటీ భవన నిర్మాణానికి సుమారు 600 గజాల స్థలం అందుబాటులో ఉంది. మాల్ పరిధిలోకి

మిగతా 8వ పేజీలో...

త్వరగా సొసైటీ ఏర్పాటు చేయాలి



మాల్‌లో డీసీసీబీ తెరిచారు. ఇక్కడ తక్షణమే సొసైటీ భవనం ఏర్పాటు చేయాలి. మేం ప్రతి పనికీ మాల్ గ్రామానికే వెళ్తాం. మాల్‌లో డీసీసీబీ, సొసైటీ ఉంటే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కలెక్టర్, సహకార సంఘ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

- దెంది రాంరెడ్డి, రైతు, తమ్మలోనిగూడ

నేటి నుంచి 'పల్లె పల్లెకూ బీజేపీ'

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
హాజరు కానున్న రామచంద్రరావు



మాట్లాడుతున్న కేఎస్ రత్నం

చేవెళ్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పల్లె పల్లెకూ బీజేపీ కార్యక్రమం చేపడుతున్నామని బీజేపీ సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. బుధవారం పార్టీ చేవెళ్ల కార్యాలయంలో మాట్లాడుతూ.. గురువారం మండల పరిధిలోని చన్వెల్లి గ్రామంలో ప్రవాస్ యోజన(పల్లె పల్లెకూ బీజేపీ) కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బీజేపీ ప్రజాప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు అనంత రెడ్డి, నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి, కృష్ణగౌడ్, కృష్ణమనోహర్, వెంకట్‌రాం రెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'దయచేసి ఓపిక పట్టండి'

నోటీసు బోర్డులో ప్రజలకు బహిరంగ విజ్ఞప్తి

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి కొత్త పంథా
4,600 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడి
క్లియర్ చేసేందుకు సమయమివ్వాలని అభ్యర్థన


విజ్ఞప్తి

Date: 13-08-2025

As on 04-08-2025, there was pendency of 4600 applications. It is requested all the general public to kindly co-operate with me with little patience & time to clear the pendency.

04-08-2025 నాటికి, 4600 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయడానికి సమయం కావలసియున్నది. దయచేసి కొంచెం ఓపిక పట్టాలని ప్రజలను అభ్యర్థిస్తున్నాను.

Additional Collector (Revenue

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

రంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కె.చంద్రారెడ్డి కొత్త పంథాలో వెళ్తున్నారు. పెండింగ్ దరఖాస్తులు, ఇతర సమస్యలపై తన వద్దకు వచ్చే వారినుద్దేశించి ఆయన నోటీసు బోర్డులో పెట్టిన విజ్ఞప్తి చర్చనీయాంశంగా మారింది. తమ పేషీలో ఆగస్టు 4వ తేదీ నాటికి, అంటే ఆయన బాధ్యతలు చేపట్టే నాటికి 4,600 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని క్లియర్ చేసేందుకు కొంత సమయం కావాలని కోరారు. దయచేసి కొంచెం ఓపిక పట్టాలని ప్రజలను అభ్యర్థిస్తూ నోటీసు బోర్డులో ప్రకటన పెట్టారు. వాస్తవానికి ఇప్పటివరకు అధికారులెవరూ పెండింగ్ ఫైళ్ల సంఖ్యను బహిర్గతం చేసిన దాఖలాలు లేవు. పారదర్శకంగా ఆయన వీటి సంఖ్యను వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది.


అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

కలెక్టరేట్‌కు ఫిర్యాదుల వెల్లువ

రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పోస్టు దాదాపు ఏడాదికి పైగా ఖాళీగా ఉంది. గతంలో ఇక్కడ పనిచేసిన భూపాల్‌రెడ్డి ఏసీబీకి పట్టుబడి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన స్థానంలో

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న డీఆర్వో సంగీత

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాల్లోని పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు భద్రతా తనిఖీలు చేపట్టాలన్నారు. తొలి దశలో జిల్లాలోని అన్ని కెమికల్ పరిశ్రమలు, ఫార్మా స్యూటికల్ పరిశ్రమలను నెల లోపు తనిఖీ చేయాలని ఆదేశించారు. పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ పనిచేస్తుందా, లేదా? అనేది గుర్తించాలన్నారు. పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, పీసీబీ ఈఈ వెంకటనర్సు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్యాంసుందర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి.వాల్యా, ఫ్యాక్టరీ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.జీ.వైదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



షాద్‌గనర్ మండల పరిధిలోని పెద్ద జానమ్మపేట శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వైభవంగా మహాకుంభ ప్రోక్షణ, స్వామికి అభిషేకాలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో సుదర్శన నరసింహ హోమం, శతఘటాభిషేకం నిర్వహించారు. యాగశాల నుంచి కలశాలను, పవిత్ర మాలలను ఊరేగింపుగా తీసుకువచ్చి, ఆలయ శిఖరంపై బక్కని నర్సింహులు మహాకుంభ ప్రోక్షణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరై తరించారు.

- షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి)

కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

» ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన



రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

ఆమనగల్లు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కోరుతూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్దఎత్తున నిరసన చేపట్టారు. స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద నిర్వహించిన ఆందోళనలో కళాశాల విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భూవివాదాన్ని పరిష్కరించి రెండేళ్లుగా నిలిచిపోయిన కళాశాల భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. రాజీవ్ చౌక్ వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ 2001లో జూనియర్ కళాశాల మంజూరైందని, సొంత భవనం లేక 24 ఏళ్లుగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అసౌకర్యాల మధ్య కొనసాగుతుందన్నారు. గదుల కొరతతో చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణం విషయంలో కాలయాపన చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణం పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఉపాధ్యక్షుడు శివశంకర్, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి శివ, నాయకులు వంశి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం

వికారాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి):ఎరువుల సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గత కేసీఆర్ పాలనలో ఎరువుల విషయంలో ఎక్కడా ఇబ్బంది తలెత్తలేదని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకొని తిరుగుతూ ప్రజల కష్టాలను గాలికొదిలిందన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు అధికారులు, ఫర్టిలైజర్స్ దుకాణాల వారి కాళ్లవేళ్లా పడుతున్నా కావాల్సినంత యూరియా అందించడం లేదన్నారు.

కుక్కలకు జనన నియంత్రణ ఆపరేషన్లు



పరిగిలో కుక్కలకు సర్జరీ చేస్తున్న డాక్టర్లు

పరిగి,ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పరిగిలోని అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో బుధవారం కుక్కలకు ఆపరేషన్‌లు చేశారు. కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు. ఈ సర్జరీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈ కేంద్రాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సందర్శించి సూచనలు చేశారు. కార్యక్రమంలో పశువైద్యుడు అంకంరాజు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



ఇబ్రహీంపట్నం : మాట్లాడుతున్న జీఎస్ కోహ్లీ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ కెరీర్‌ను వృద్ధి చేసుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, అందుకు అవసరమైన సహకారం, నైపుణ్యం తమ విద్యాసంస్థలు అందిస్తాయని గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ చాన్స్‌లర్ సర్దార్ గగనదీప్‌సింగ్ కోహ్లీ అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థల్లో బుధవారం ఓరియంటేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎండీ డా.హెచ్.ఎస్.సైనీ మాట్లాడుతూ విద్య సప్రణాళిక, పరిశోధనా అవకాశాలు అందిచడానికి ఎప్పుడూ ముందుంటామని, భవిష్యత్‌కు బాటలు వేసుకోవడమనేది విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ చీఫ్ హెచ్ఆర్‌వో ఎస్.కృష్ణవాసన్, నోబుల్‌క్యూ కంపెనీ జనరల్ మేనేజర్ నరేష్ పెరుగు, గురునానక్ విద్యాసంస్థల డైరెక్టర్లు, డీన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

ప్రణాళికాబద్ధంగా చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని ఛేదిస్తామని సైయంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డా.కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని కళాశాలలో బుధవారం బీటెక్ ఫస్టియర్ స్టూడెంట్స్‌కు ఓరియంటేషన్‌డే కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మార్గనిర్దేశనం చేశారు. టీసీఎస్ ప్రొఫెసర్ సూర్యనారాయణ మాట్లాడుతూ మంచి ఇంజనీర్ కావడమనేది విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ప్రిన్సిపాల్ డా.జి. అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి

మొయినాబాద్ రూరల్ : పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. హిమాయత్ నగర్‌లోని యూనివర్సిటీ ఫార్మసీ విభాగానికి చెందిన కె.బాలరాజు 'అనాలిటికల్ మెథడ్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై యూజింగ్ అడ్వాన్స్‌డ్ హై ఫెనాటెడ్ టెక్నిక్స్ అండ్ అకంప్లిషింగ్ ది రెగ్యులేటరీ సబ్మిషన్ రిక్వైర్‌మెంట్స్ ఇన్ ది రెగ్యులేటెడ్ మార్కెట్స్' అంశంపై డాక్టర్ కంజర్ల నర్సింహ పర్యవేక్షణలో పరిశోధన చేయగా బాలరాజు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. మెకానికల్ విభాగానికి చెందిన సురం రాజు 'ఎక్స్‌పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ ఫార్మమెన్స్ ఎమిషన్ అండ్ కంబుషన్ క్యారెక్టరిస్టిక్స్ ఆఫ్ డైరెక్ట్ ఇంజక్షన్ డీజిల్ ఇంజిన్ యూజింగ్ వరియస్ బ్లెండెడ్ బయోడీజిల్స్' అంశంపై ఈ విభాగం సూపర్‌వైజర్ ప్రొ.మోహన్, కో-సూపర్‌వైజర్‌ల ఆధ్వర్యంలో పరిశోధన చేయగా సురం రాజుకు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. ఈమేరకు బాలరాజు, సురం రాజులకు యూనివర్సిటీ చైర్మన్ డా.పురుషోత్తంరెడ్డి బుధవారం యూనివర్సిటీలో పట్టాలను ప్రదానం చేశారు.

ఇద్దరు లెక్చరర్లకు డాక్టరేట్

కందుకూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఇద్దరు లెక్చరర్లు డాక్టరేట్ అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ జి.మంగరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారిని ఘనంగా సన్మానించారు. తమ కళాశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ ఎం.పర్వతాలుగౌడ్ ఢిల్లీలోని ఎస్వీ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు గుర్తుచేశారు. హిందీ లెక్చరర్‌గా పనిచేస్తున్న వై.శారద ఉస్మానియా నుంచి డాక్టరేట్ అందుకున్నారని తెలిపారు.

తలకొండపల్లి వాసికి ఆంగ్లంలో పీహెచ్‌డీ

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన కర్నోని జంగయ్య ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో భాగంగా జంగయ్యకు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. డాక్టర్ మృదుల లక్కరాజు ఆధ్వర్యంలో డయాస్పొరా అండ్ నాస్టాల్జియా ఇన్ సెలెక్టెడ్ నావెల్స్ ఆఫ్ బుచిఎమచేట అండ్ చిమమాండ జోన్జీ అనే అంశంపై ఆంగ్లంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నారు. జంగయ్య ప్రస్తుతం బీసీ గురుకులంలో ఆంగ్లం బోధిస్తున్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా మహాకుంభ ప్రోక్షణ

● లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో ముగిసిన ఉత్సవం

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పెద్ద జానమ్మపేట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అంగరంగవైభవంగా మహాకుంభ ప్రోక్షణ, స్వామికి అభిషేకాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో చివరి రోజు సుదర్శన నారసింహ హోమాన్ని, స్వామికి శతఘటాభిషేకాన్ని నిర్వహించారు. యాగశాల నుంచి కలశాలను, పవిత్ర మాలలను ఊరేగింపుగా తీసుకువచ్చి, ఆలయ శిఖరంపై బక్కని నర్సింహులు మహాకుంభ ప్రోక్షణ చేశారు. వేద పండితులు వేంకటేశ్వరుడికి అభిషేకం చేసి, పునఃదర్శన భాగ్యాన్ని కల్గించారు. ఆలయ గర్భగుడిలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి 25 సంవత్సరాలు గడుస్తున్నందున ఆరు రోజులు నిర్వహించిన మహాకుంభ ప్రోక్షణ, పవిత్రోత్సవం, హోమాలకు దాతలు ముందుకురావడం, అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావడం పట్ల బక్కని సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవం నిర్వహించిన వేదపండితులను సన్మానించి, ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వామివారి కాల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, పారిశ్రామికవేత్తలు జితేందర్ కేడియా, శ్రీ కిషన్ అగర్వాల్, సురేంద్ర, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, బీజేపీ నాయకులు అందె బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు పలబట్ల బాల్‌రాజ్‌గౌడ్, పి.వెంకటసాయిశ్వర్ రెడ్డి, పాతూరి వెంకటరావు, ఒగ్గు కిషోర్, కానుగు రాంభూపాల్, కానుగు అంతయ్య, టి.ప్రతాప్‌రెడ్డి, గంధం ఆనంద్, చెంది తిరుపతిరెడ్డి, గజవాడ నర్సింహులు, పి.జగన్‌మోహన్‌రావు, దండు శరత్‌చంద్రబాబు, గంధం శేఖర్, రాయల శంకర్, ఈగ వెంకటరాంరెడ్డి, రాజ్‌గోపాల్, బెంది సురేందర్‌రెడ్డి, ఆర్.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహన

తాండూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తాండూరు సాయిపూర్‌లోని భవానీ నగర్‌లో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి, దోమల నివారణ మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అక్షయ్, ఏఎన్ఎం సుధాలక్ష్మి, మాజీ వైస్‌చైర్మన్ రత్నమాల ఉన్నారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

బొంరాస్‌పేట్/కొడంగల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఫర్టిలైజర్స్ దుకాణాదారులు యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్, కొడంగల్ మండల కేంద్రాల్లో ఫర్టిలైజర్స్ దుకాణాలను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. రికార్డులు, నిల్వలు పరిశీలించారు. ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అమ్మాలన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, తదితరులు ఉన్నారు.

నానో యూరియాతో అధిక లాభాలు

దుద్యాల: రైతులు నానో యూరియా వాడితే అధిక లాభాలు పొందొచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి అన్నారు. దుద్యాలలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. నానో యూరియాపై అవగాహన కల్పించారు. కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో నాగరాజు ఉన్నారు.



బొంరాస్‌పేట్‌లో తనిఖీ చేస్తున్న హర్ష్‌చౌదరి, వ్యవసాయ అధికారులు


అలేఖ్యను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు అలేఖ్య

యాచారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి అండర్ - 15 వాలీబాల్ పోటీలకు యాచారం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని అలేఖ్య ఎంపికైంది. ఇటీవల ఇబ్రహీంపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈనెల 25న పూణేలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అలేఖ్యను ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహ, హాస్టల్ వార్డెన్ సరిత, ఉపాధ్యాయులు భోజయ్య, ఆనంద్‌జోషీ, గోవర్ధనాచారి, సీతారాం, వెంకటరెడ్డి, నీరజ, పద్మావతి. మమత, శ్రీదేవి, విజయకుమారి, జగదీష్‌కుమార్ పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం
రిజర్వేషన్లు కేటాయించాలి

షాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని అంతారంలో బీసీ సేన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతారం గ్రామ అధ్యక్షుడిగా రాజేందర్, ఉపాధ్యక్షులుగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా మహేష్‌లను ఎన్నుకున్నారు. కృష్ణ మాట్లాడుతూ.. ఆర్.కృష్ణయ్య 45 ఏళ్లుగా బీసీల అభివృద్ధే లక్ష్యంగా అలుపెరుగని కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండలాధ్యక్షుడు దయాకర్‌చారి, ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, యూత్ అధ్యక్షుడు అజయ్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ సరిచేయాల్సిందే..

కేశంపేట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వర్షం కురుస్తుంటే సాధారణంగా ప్రజలంతా ఇంట్లో ఏంచక్కా ఏ టీవీ చూస్తూనో కాలక్షేపం చేస్తూ ఉంటారు. అలాంటిది విద్యుత్ అధికారులు, వర్షం పడుతున్న సమయంలో కూడా విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేపట్టడం సాహసమనే చెప్పాలి. కేశంపేట మండలం చింతకుంటపల్లిలో మంగళవారం రాత్రి గాలివనకు విద్యుత్ తీగల మీద వేపచెట్టు కూలింది. చెట్టు బరువుకు రెండు స్తంభాలు విరిగిపోయాయి. బుధవారం వర్షాన్ని లెక్కచేయకుండా మరమ్మతులు చేపట్టారు. అనంతరం విద్యుత్ వైర్లను బిగించారు. ఈమేరకు అధికారులు, సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులు జ్ఞానం కోసం చదవాలి

ఘట్‌కేసర్, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా జ్ఞాన సముపార్జన కోసం చదవాలని జేఎన్టీయూ(హెచ్) కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాధిపతి కేపీ సుప్రీతి అన్నారు. బుధవారం కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫస్టియర్ విద్యార్థుల ఓరియేంటేషన్ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యమిస్తూ కోర్సు పూర్తిచేయాలన్నారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారిస్తేనే ఫలితాలొస్తాయన్నారు. క్రమశిక్షణతో శ్రమిస్తే సాధించలేనిదేదీ లేదన్నారు. సైకాలజిస్ట్, పర్సనాలటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ అభిషేక్ మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తే అనుకున్నది సాధిస్తారన్నారు. ప్రతిభను ప్రదర్శిస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఏవీ రమణారావు, డైరెక్టర్ ఎం.రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జానకిరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సేవలతోనే గుర్తింపు


వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న వజ్రేశ్‌యాదవ్

శామీర్‌పేట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మానవతా దృక్పథంతో సమాజానికి సేవలు చేస్తే మంచి గుర్తింపు వస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం శామీర్‌పేటలో మాజీ ఎంపీటీసీ డప్పు సాయిబాబ అతడి తండ్రి బిక్షపతి జ్ఞాపకార్థం అందజేసి కొత్త వైకుంట రథాన్ని వజ్రేశ్‌యాదవ్ ప్రారంభించారు. అయన మాట్లాడుతూ.. దాతలు మానవ సేవే మాధవ సేవగా భావించి సేవలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింహాయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, నాయకులు కిషోర్‌యాదవ్, కృష్ణారెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు

విద్యతోపాటు ఉపాధి అవకాశాలు

కొడంగల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కొడంగల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను డైరెక్టర్, ప్రొఫెసర్ దయాకర్ మంగళవారం సందర్శించారు. వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో విద్యనభ్యసించే విద్యార్థులు నెలకు రూ.7వేల నుంచి 19వేల వరకు సంపాదించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వృత్తి విద్యతో ఉపాధి పొందేలా రుణసదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోస్టర్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


చేవెళ్ల : పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

శంకర్‌పల్లి/చేవెళ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ తలపెట్టిన ధర్నా పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. చేవెళ్ల ఎంఈవో పురందాస్, పీఆర్టీయూటీఎస్ చేవెళ్ల మండలాధ్యక్షుడు దయానందం, గౌరవాధ్యక్షుడు నర్సింహరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కేశంపేట : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు కన్నయగారి గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. అనంతరం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు గోవర్ధనచారి, బాలేశ్వర్ పాల్గొన్నారు.

నగర నలువైపులా అభివృద్ధి

(ఐదో పేజీ తరువాయి)

రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటాయి.

జంట జలాశయాలకు 20 టీఎంసీలు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ మహానగర విస్తరణ, అభివృద్ధి గురించి పలు ప్రణాళికలను వివరించారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు చేపట్టి తీరుతామని, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జంట జలాశయాలకు గోదావరి జలాలను తరలిస్తామని ప్రకటించారు. రానున్న రోజుల్లో ఈ జలాశయాలకు గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తామన్నారు. ప్రపంచ వేదికగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందన్నారు. ఆదాయాన్ని ఇచ్చే రిజిస్ట్రేషన్ కార్యాలయాల రూపురేఖలు మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అన్ని సౌకర్యాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని, అధునాతన సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో కార్యాలయాలను నిర్మించనున్నట్లు తెలిపారు. ఉపాధి కోసం వచ్చేవారికి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా అన్ని సౌకర్యాలను నాటి ప్రభుత్వాలు కల్పించడం వల్లే ఈ ప్రాంతం గొప్పగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు: మంత్రి పొంగులేటి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రగతి సాధనలో ముందుకు సాగుతున్నామని, ఈమేరకు ఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాల శంకుస్థాపన అని అన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన, నీరు గాలి రావాలనే ఉద్దేశంతో మూసీని ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. సీఎం ఆలోచన మేరకు ప్రజలకు సరళీకృతమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ఆదాయాన్ని కల్గించే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో సీఎం రేవంత్‌రెడ్డి కనీవినీ ఎరగని రీతిలో మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల రూపంలో సుమారు 62 నుంచి 63 శాతం ఆదాయం వస్తోందన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించే ఈ భవనాలు ఎనిమిది నెలల్లోగా పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హన్మంత్, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉన్నతాధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


నూతన జంటతో సీఎం రేవంత్‌రెడ్డి

ఘనంగా సీఎం సోదరుడి కుమార్తె నిశ్చితార్థం

» హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

శంకర్‌పల్లి/చేవెళ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమం బుధవారం రాత్రి శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ రెవెన్యూ పరిధిలోని కె.కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఎనుముల మంజుల, తిరుపతిరెడ్డిల కుమార్తె ఎనుముల రచన నిశ్చితార్థం, మోడుగు అర్పిత గోపాల్‌రెడ్డిల కుమారుడు అన్షుమన్‌తో పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఇరువురు కుటుంబ సభ్యులు, మంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జుపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు నారాయణరెడ్డి, ప్రతీక్‌జైన్, చేవెళ్ల ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, మనోహర్‌రెడ్డి, యాదయ్య, యశశ్విని రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, కొదండా రాంరెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాల్లో డీజేలు వాడొద్దు

యాచారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గణేశ్ ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు పెట్టరాదని, నిమజ్జనం రోజు డీజేలు వాడితే నిర్వాహకులపై చర్యలుంటాయని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల గణేశ్ ఉత్సవ కమిటీలతో నవరాత్రుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపానికి అక్రమంగా విద్యుత్ వాడరాదని, శాంతియుతంగా గణేశ్ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. మండపాల పరిసరాల్లో సిబ్బందితో శుభ్రం చేయించనున్నట్లు ఎంపీడీవో రాధారాణి తెలిపారు. యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐలు ఎ.నందీశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, ఎస్సై మధు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

మహేశ్వరం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): హిందువులందరూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్ఠించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) అన్నారు. బుధవారం తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చెరువులను, ప్రకృతిని పరిరక్షించుకోవాలంటే రంగురంగుల విఘ్నేశ్వరులకు స్వస్తి పలికి.. మట్టి వినాయకుల ఏర్పాటుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్రకృతి వనరులను ఏ విధంగా కాపాడుకోవాలనే అంశాలపై ఇప్పటికే లీడ్ ఇండియా ద్వారా ఏపీజే అబ్దుల్ కలామ్ స్ఫూర్తిని, నైపుణ్య శిక్షణను రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు.

బాల కార్మికులకు విముక్తి

» జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలింపు

» రంగంలోకి దిగిన జాతీయ హెచ్‌ఆర్‌సీ బృందం

కొందుర్గు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలించిన ఆరుగురు బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించిన ఘటన బుధవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పిల్లలను పరిశ్రమల్లో పనులు కల్పిస్తామని చెప్పి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించారని వారి వారి తల్లితండ్రులు జార్ఖండ్ రాష్ట్రం బోరియో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అక్కడి పోలీసులు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ సెక్షన్ 43 ప్రకారం 62/2025 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. బాల బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయం ఆ రాష్ట్రంలో దావనంలా వ్యాపించడంతో జాతీయ మానవహక్కుల సంఘం రంగంలోకి దిగింది. బాల బాలికలను ఏ రాష్ట్రానికి తరలించారన్న విషయంపై ఆరా తీయగా జార్ఖండ్ నుంచి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం రాంచంద్రాపురానికి తరలించి సమీపంలో ఉన్న ఒక పరిశ్రమలో పని చేయిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని ఎన్‌ఎచ్‌ఆర్‌సీ బృందం సభ్యులు సైబరాబాద్ కమిషనరేట్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో ఉన్న పోలీస్ ఉన్నతాధికారులు కొందుర్గు పోలీసులకు సమాచారం అందించి జాతీయ మానవ హక్కుల బృందానికి సహకరించాల్సిందిగా ఆదేశించారు. రాంచంద్రాపూరం సమీపంలో ఒకగెస్ట్ హౌస్‌లో ఉంచినట్లు సమాచారం అందుకున్న కొందుర్గు పోలీసులు ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి సమాచారం ఇచ్చి గెస్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. జార్ఖండ్‌కు చెందిన ఐదుగురు బాలికలు, ఒక బాలుడిని ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి అప్పగించారు. వారిని బృందం సభ్యులు జార్ఖండ్ రాష్ట్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

మహిళాభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట

దోమ/కులకచర్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం దోమ రైతు వేదికలో మహిళలకు కుట్టుమిషన్‌లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. శివారెడ్డిపల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, రత్నానాయక్ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ప్రారంభించారు. నియోజకవర్గానికి 3,500ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఏడీ బాబు మోజేస్, తహసీల్దార్ గోవిందమ్మ, ఎంపీడీవో గ్యమానాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ యాదవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, శాంత్‌కుమార్, నాయకులు శివకుమార్‌రెడ్డి, రాములునాయక్, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్య, వెంకటయ్య పాల్గొన్నారు. కులకచర్లలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లు, కుట్టు మిషన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీడీవో రామకృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, వైస్‌చైర్మన్ నాగరాజు, నాయకులు భరత్‌కుమార్, గోపాల్‌నాయక్, చౌడాపూర్ మండలాధ్యక్షుడు అశోక్, సత్యమ్మ, అంజిలయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, రవినాయక్, విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

ఏసీబీ దాడులతో షాక్

» విధులకు రాని బల్దియా అధికారులు

» గంటసేపు డ్యూటీకొచ్చిన కమిషనర్

తాండూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో మంగళవారం ఏసీబీ దాడులు నిర్వహించి ఆర్ఐ రమేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో మున్సిపల్ అధికారులు బుధవారం కార్యాలయానికి రాలేదు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ విక్రంసింహారెడ్డి మంగళవారం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఫోన్ స్విచాఫ్ చేశారు. మధ్యాహ్నం తర్వాత గంటసేపు ఆఫీసుకొచ్చి వెళ్లిపోయారు. కార్యాలయ పలు విభాగాల అధికారులు డ్యూటీకి రాలేదు. రెవెన్యూ సెక్షన్ గదికి తాళం వేశారు. ఇదిలా ఉంటే మున్సిపాలిటీలో ఒక్క రెవెన్యూ సెక్షన్‌లోనే వారానికి రూ.2లక్షల వరకు మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి.

ఇన్‌చార్జి కమిషనర్‌పైనా ఫిర్యాదు...

మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ విక్రంసింహారెడ్డికి అవినీతిలో భాగస్వామ్య ఉందని తాను ఏసీబీకి ఫిర్యాదు చేశానని బాధితుడు ఇర్షాద్ తెలిపారు. ఏసీబీకి పట్టుబడిన రమేష్‌తో కమిషనర్ ఉన్నారని ఏసీబీకి స్టేట్‌మేంట్ ఇచ్చానని తెలిపారు. ఇంటి నంబర్ కేటాయింపు లాగిన్ కమిషనర్ చేతుల్లోనే ఉంటుందని, తానిచ్చిన 15వేల లంచంలో రూ.5వేలు కమిషనర్‌కు రూ.2వేలు వార్డు బిల్ కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉంటుందని రమేషే తనకు చెప్పాడని ఏసీబీ అధికారులకు తెలిపానని వివరించారు. ఇన్‌చార్జి కమిషనర్‌పైనా ఏసీబీ విచారణ ప్రారంభించింది. కాగా తనకు తనకు రక్షణ కల్పించాలని ఇర్షాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

శంకర్‌పల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దేశంలో అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని, ఆయన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం చందిప్ప గ్రామంలోని మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్‌భరత్, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో వర్సిటీలు కీలకపాత్ర పోషించాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సుస్థిర అభివృద్ధి సాధనకు ఉన్నత విద్యాలయాలు కీలకపాత్ర పోషించాలని మాస్‌టెక్ డిజిటల్ చీఫ్ డెలివరీ ఆఫీసర్ జితేంద్ర చక్రవర్తి అన్నారు. బుధవారం యంనంపేట్‌లోని శ్రీనిధి యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. విశ్వవిద్యాలయాలు ఆవిష్కరణలు, సామాజిక మార్పు, ఆర్థికాభివృద్ధి ఇంజిన్లు అన్నారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రెసిడెంట్ అబిజిత్‌రావు, ప్రోచాన్స్‌లర్ నర్సింహరెడ్డి, రిజిస్ట్రార్ చంద్రశేఖర్, డీన్ కార్తికేయన్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు సరికాదు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సమీకృత భవనాల నిర్మాణం పేరిట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను వేరేచోటకు తరలించడం సమంజసం కాదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. పాలనను ప్రజల నుంచి దూరంగా తీసుకుపోవడంలాంటి చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంఖాలకు తరలించేలా నిర్ణయించడంపై ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలోనే తాము సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరుచేసి కొంతమేర నిర్మాణం జరిపినట్లు ఆయన చెప్పారు. ఈ భవనాన్ని పూర్తి చేయకుండా తరలించడమేంటని ప్రశ్నించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఏజీతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. కొహెడలో నిర్మించతలపెట్టిన సమీకృత భవనానికి గాకుండా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంఖాలకు తరలిస్తామంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఆయనతో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న మంచిరెడ్డి

వర్షాలకు అతలాకుతలం

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- పలు చోట్ల కూలిన ఇళ్లు
- రహదారులన్నీ జలమయం
- గుంతల రోడ్లతో ప్రజల ఇక్కట్లు


చౌదరిగూడ : తుమ్మలపల్లిలో ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీరు

చేవెళ్ల/చౌదరిగూడ/షాద్‌నగర్‌రూరల్/షాద్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కురుస్తున్న వర్షాలకు చేవెళ్ల డివిజన్‌లో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు నిండుకుండాలా మారాయి. మంగళవారం రాత్రి ఆలూర్ గ్రామానికి చెందిన షాబాద్ పెంటయ్య ఇల్లు ఒక్కసారిగా కూలిపోయిం ది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణహాని జరగలేదని అధికారులు తెలిపారు. మల్కాపూర్‌లోని ఓ రైతు పొలంలో భూగర్భజలాలు బోరు మోటారు సైఫన్ ద్వారా పైకి ఉబికి వచ్చాయి. జిల్లేడ్ చౌదరిగూడ మండలం లచ్చంపేట, తుమ్మలపల్లి, చౌదరిగూడ, ఇంద్రనగర్, పద్మారం, పెద్దఎల్కిచర్ల, జాకారం తదితర గ్రామాల్లో ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఈగలు, దోమల బెడద ఎక్కువైందని ఆయా గ్రామాల కాలనీవాసులు వాపోతున్నారు. వర్షం కురిస్తే నీరంతా రోడ్డుపైకి చేరడంతో రోడ్డుపై నడవలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. వనంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ పక్కనే వర్షపు నీరు నిలిచి నిల్వ ఉండడంతో విద్యార్థులు రోగాల బారినపడే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా, కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపైకి రావడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగిస్తున్నామని ఎంపీవో హన్మంత్‌రెడ్డి తెలిపారు. కాగా, ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జీల నిర్మాణం సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ ప్రజలకు చించోడు-అయ్యవారిపల్లి మధ్యలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో భీమారం, కంసాన్పల్లి మీదుగా ప్రయాణాలు సాగించాల్సి వస్తుంది. చౌదరిగూడ మండలం వీరసముద్రం గ్రామ శివారు నుంచి వరద నీరు రావిర్యాల, ఎంకిర్యాల, తంగళపల్లి మీదుగా అయ్యవారిపల్లి-చించోడు గ్రామాల మధ్యలో ప్రవహిస్తూ బాలానగర్ మీదుగా ప్రవహించి డిండి నదిలో కలుస్తోంది. వర్షాకాలంలో వాగు అంచనాలకు మించి ప్రవహిస్తుంది.


చేవెళ్ల : ఆలూర్‌లో కూలిన ఇల్లు


షాద్‌నగర్ : చటాన్‌పల్లి బీటీ రోడ్డు దుస్థితి

కాగా, పది రోజులుగా అయ్యవారిపల్లి చించోడు మధ్య రాకపోకలు నిలిపోవడంతో అయ్యవారిపల్లి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి పక్కన ఉన్న చెరువు కట్టపై నుంచి భీమారం చేరుకోవాలి. చెరువు కట్ట వర్షాలకు బురదమయంగా మారి ప్రమాదకరంగా ఉంది. అక్కడి నుంచి భీమారం చేరుకోవాలి. వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. షాద్‌నగర్ రావాలంటే కంసాన్‌పల్లి మీదుగా రావాలి. ఈ దారి గుండానే కొందుర్గు మండలం ఆగిర్యాల తదితర గ్రామాల ప్రజలు షాద్‌నగర్ వచ్చి పోతుంటారు. రెండు రోజుల కింద అయ్యవారిపల్లికి చెందిన ఓ వ్యక్తికి గుండెపోటు వచ్చింది. ఆసుపత్రికి తీసుకెళ్లడానికి భీమారం మీదుగా తీసుకెళ్లాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం సకాలంలో చేపట్టి ఉంటే ఇబ్బందులు ఉండేవి కాదని వారు తెలిపారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని రోడ్లు అధ్వానంగా మారాయి. కనీసం ఈ రోడ్లపై కాలినడక కూడా నరకయాతనంగా మారింది. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి బీటీ రోడ్డుపై గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. అలాగే కొత్తగా వెలసిన కాలనీలలో సీసీ రోడ్లు వేయకపోవడంతో ఉన్న మట్టిరోడ్లు బురదమయంగా మారాయి. ముఖ్యంగా పట్టణంలోని మల్లికార్జున కాలనీ, ప్రశాంత్‌నగర్ కాలనీలలోని ప్రధాన రోడ్లు వర్షాలకు కొట్టుకుపోవడంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధ్వానంగా మారిన రోడ్లకు కనీసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


షాద్‌నగర్‌రూరల్ : ఉధృతంగా ప్రవహిస్తున్న చించోడు-అయ్యవారిపల్లి వాగు

చేరువైన బ్యాంక్ సేవలు

(ఐదో పేజీ తరువాయి)

మాల్, మంతన్‌గౌరెల్లి, కిషన్‌పల్లి, మంతన్‌గౌడ్, భానుతండా, శ్రీమంతగూడ, కేస్లీతండా, నూన్‌సాఫ్‌తండా, మీసాలతండా, నల్లవెల్లి, నల్లవెల్లితండా, కొత్తపల్లి, కొత్తపల్లితండా, తక్కళ్లపల్లి, తక్కళ్లపల్లితండా, తమ్మలోనిగూడ గ్రామాలను కలుపుతూ మాల్ సొసైటీగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార సంఘ ఉన్నతాధికారులను కోరారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి మాల్ సొసైటీ ఏర్పాటుకు అనుమతి రాగానే రూ.45 లక్షలతో భవన నిర్మాణానికి జిల్లా సహకార సంఘం అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

3,500 మంది రైతులకు మేలు

మాల్‌లో ప్రత్యేకంగా సొసైటీ ఏర్పాటు చేస్తే 3500 మంది రైతులకు మేలు కలగనుంది. ప్రస్తుతం యాచారం మండల కేంద్రంలో ఒకే సొసైటీ ఉండడంతో జిల్లా అధికారులు రైతులు కోరినంత రుణాలు మంజూరు చేయలేకపోతున్నారు. మాల్‌లో సొసైటీ ఏర్పాటు చేస్తే రైతుల అవసరాలకు తగ్గట్టుగా రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుంది.

అనుమతి రాగానే తాత్కాలిక సేవలు

కొత్తగా సొసైటీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే మాల్‌లో ఉన్న డీసీసీబీ భవనంపై తాత్కాలికంగా సొసైటీ ఏర్పాటు చేసి సేవలందిస్తామని డీసీసీబీ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య తెలిపారు. సొసైటీకి కొత్త భవనం నిర్మించడానికి చాలా కాలం పడుతుందని, ఈ భవన నిర్మాణానికి నిధులు కావాలని మంత్రులతోపాటు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మాల్‌లో సొసైటీ, డీసీసీబీ రెండూ ఉంటే రైతులకు మెరుగైన సేవలందుతాయన్నారు. ఇక్కడ ఎరువులు విత్తనాలు విక్రయించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

'దయచేసి ఓపిక పట్టండి'

(ఐదో పేజీ తరువాయి)

ఎవరినీ నియమించలేదు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఉన్న ప్రతిమాసింగ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆమె హయాంలో రెవెన్యూ సమస్యలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. కిందిస్థాయి నుంచి క్లియరై వచ్చిన ఫైళ్లు ఆమె క్లియర్ చేయకుండా పెండింగ్‌లో పెట్టడంపై అప్పట్లో విమర్శలు వచ్చాయి. దీంతో వేల సంఖ్యలో ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి కోసం నిత్యం కలెక్టరేట్‌కు వందలాది మంది వచ్చి పోతుండేవారు. తమ దరఖాస్తుల గురించి ఆరా తీసేందుకు వచ్చిన ఫిర్యాదుదారులకు రోజంతా పడిగాపులు కాసినా దర్శనభాగ్యం కలిగేది కాదు. అనుభం లేని సిబ్బందితో పేషీలో బాధితులకు సమాధానం కూడా దొరకలేదు. ఇటీవల అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బాధ్యతలు చేపట్టిన చంద్రారెడ్డికి ఇప్పుడు ఫిర్యాదుదారుల తాకిడి పెరిగింది. పెండింగ్ ఫైళ్లు ఎక్కువ ఉండడంతో వీటి గురించి ఆరా తీసేందుకు ఫిర్యాదుదారులు రోజూ పెద్దసంఖ్యలో కలెక్టరేట్‌కు వస్తున్నారు. దీంతో ఆయన వాస్తవపరిస్థితిని వివరిస్తూ నోటీసు బోర్డులో ప్రజలకు ఈ విజ్ఞప్తి చేశారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున వీటిని క్లియర్ చేసేందుకు దయచేసి కొంత ఓపికపట్టాలని ఆయన ప్రజలను కోరుతూ విజ్ఞాపన చేశారు.

పశువుల ఆసుపత్రి భవన నిర్మాణానికి నేడు భూమిపూజ

యాచారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపర్తి పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు వరుస కథనాలు రావడంతో కలెక్టర్ నారాయణరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించారు. పాత భవనానికి మరమ్మతులు చేయడం వల్ల ప్రయోజనం లేదని అధికారులు తేల్చారు. దాంతో కొత్త భవన నిర్మాణం అ వసరమని ప్రభుత్వానికి ప్రతిపాద న పంపించారు. ఈమేరకు కొత్త భ వనం నిర్మించడానికి రూ.25లక్షల నిధులు కేటాయించారు. నూతన భవన ని ర్మాణం పనులకు నేడు(గురువారం) ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భూమి పూజ చేయనున్నారు. నూనత భవనం నిర్మాణం చేయాలని కథనాలు ప్రచు రించిన 'ఆంధ్రజ్యోతి'కి పలువురు రైతులు, సర్పంచ్ రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

కందుకూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహేశ్వరం ఏఎంసీ డైరక్టర్ సురేందర్, ఆకులమైలారం మాజీ ఉపసర్పంచ్ జి.రాజులు అన్నారు. బుధవారం ఆకులమైలారంలో రూ.5లక్షలతో మంజూరు చేసిన 75 వీధి దీపాలను బుధవారం అమర్చారు.

కనుల పండువగా బోనాలు


మహేశ్వరం : కోట మైసమ్మ బోనాల ఊరేగింపులో భక్తులు

మహేశ్వరం/షాద్‌నగర్ అర్బన్/మాడ్గుల/కేశంపేట/చేవెళ్ల/కడ్తాల్/ఆమనగల్లు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం గడికోట మైసమ్మ బోనాల ఉత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. అమ్మవారికి అభిషేక పూజలు చేయడంతో పాటు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యం సమర్పించారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు శ్రీరాములుయాదవ్ తదితర నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు. షాద్‌న గర్‌లోని పెద్ద జానంపేట శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయానికి బీజేపీ నాయకుడు, కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి 11కిలోల కంచు గంటను బహూకరించారు. మాడ్గుల మండలం నల్లచెర్వులో పోచమ్మ బోనాలు నిర్వహించారు. కేశంపేట మండలం లింగంధనలో పల్లె మైసమ్మ ఆలయానికి విద్యుత్ వెలుగులు వచ్చాయి. మైసమ్మ ఆలయానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. స్పందించిన ఆయన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించారు. ఆలయం సమీపంలో బండెల రాజేందర్‌రెడ్డి, దేవులపల్లి నరేందర్ రెడ్డిలు రూ.4వేలు ఖర్చుచేసి విద్యుద్దీపాలు వేయించి లైట్లను ప్రారంభించారు. చేవెళ్ల మండలం తంగడ్‌పల్లిలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లిలో నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ సర్పంచ్ సులోచనసాయిలు, తదితరులున్నారు. ఆమనగల్లు మండలం సింగంపల్లిలో రేణుకా ఎల్లమ్మ బోనాలు జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ ప్రేమలతనర్సింహ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. సంఘ సేవకుడు పాపిశెట్టి రాము పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ పోచాలు, ఎంపీటీసీ శ్రీనివాసులు, తదితరులన్నారు. పూసల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. సత్యం, గౌరవాధ్యక్షుడు నర్సింహ, అధ్యక్షుడు వెంకటేశం, భాస్కర్, పరమేశ్వర్, మోహన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్ : ఎక్వాయిపల్లిలో బోనాల ఊరేగింపు


చేవెళ్ల : తంగడ్‌పల్లి గ్రామంలో బోనాల ఊరేగింపు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆటోకార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులకు ఇబ్బందిగా మారిందన్నారు. అనంతరం చేవెళ్ల మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. చేవెళ్ల మండల ఆటో యూ నియన్ అధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా నవాజ్, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్, నాయకులు ఖాదర్, ఆంజద్, మహేందర్, రమేశ్, జంగయ్య, సత్తయ్య, వెంకట్‌రాములు, తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

షాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదామని బీజేపీ జిల్లా అధికార ప్రతనిధి కందారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. చందన్‌వెల్లిలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాదె హరీష్, బూత్ అధ్యక్షులు మల్లేష్, కృష్ణ, నాయకులు అనంతం, దయాకర్, శివరాజ్, ప్రవీణ్‌గౌడ్, అబిలాష్, పవన్, కృష్ణగౌడ్, జగదీష్, తదితరులున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

ఆమనగల్లు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జూలూరి రమేశ్ బాబు వాటిని సమకూర్చారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, జిల్లా చైర్మన్ నటరాజ్ యాదయ్య, చంద్రశేఖర్‌లు వాటిని పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిచిందని వారు పేర్కొన్నారు. క్లబ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరిస్తామన్నారు. బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, ఎంపీహెచ్‌ఈవో తిరుపతిరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు వెంకటయ్య, పాషా, కర్నాటి కొండల్ రెడ్డి, ఎంగలి బాలకృష్ణ, తదితరులున్నారు.

డ్వాక్రా సంఘాల డబ్బు మాయంపై విచారణ

యాచారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో డ్వాక్రా సంఘాలలో డబ్బు ఫోర్జరీ సంతకాలతో కాజేసిన వైనంపై జిల్లా డీఆర్‌డీఏ డీపీఎం యాదయ్య బుధవారం యాచారం మండల కేంద్రంలోని ఇందిరాక్రాంతి భవన్‌లో విచారణ చేపట్టారు. సీసీలు ఏపీఎంలతో సమావేశమై వివరాలు సేకరించారు. సీసీ, ఏపీఎంల అనుమతి లేకుండా సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బు ఎలా డ్రా చేశారనే అంశంపై విచారణ చేస్తున్నామని, డబ్బు మాయంపై నలుగురు అధికారులతో కమిటీని డీఆర్‌డీవో పీడీ శ్రీలత ఏర్పాటు చేశారని, విచారణ చేసి నివేదికను పీడీకి సమర్పించనున్నట్లు డీపీఎం వివరించారు.

నేర పరిశోధనకు సీసీ కెమెరాలు దోహదం

కడ్తాల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నేర పరిశోధన, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని సీఐ గంగాధర్ అన్నారు. ఎక్వాయిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన జెనిగల మహేశ్ రూ.50 వేలు సమకూర్చారు. బుధవారం స్టేషన్‌లో సీఐకి మహేశ్ చెక్కు అందజేశారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.


షాద్‌నగర్ : రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఆమనగల్లు : జయంతి వేడుకల్లో నాయకులు


కందుకూరు : జయంతిలో నాయకులు


షాబాద్ : రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


యాచారం : రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న నాయకులు

సంక్షిప్తంగా..

చేవెళ్ల : పార్లమెంట్‌లో బెట్టింగ్ భూతంపై బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి తెలిపారు. పార్లమెంట్‌లో బెట్టింగ్ బిల్లు ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అది చరిత్రాత్మక నిర్ణయం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

చేవెళ్ల : రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘంలో చేవెళ్ల మండలానికి చెందిన పలువురు బ్రాహ్మణసేవా సభ్యులకు అవకాశం లభించింది. ఈనెల 19న వరంగల్‌లో జరిగిన రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమావేశంలో మండలానికి చెందిన అయ్యగారి గోపాల్‌చారి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శిగా శ్రీలంబా కర్ణం సృజన్‌కుమార్, ప్రజా సంబంధాల అధికారిగా కమ్మెట శ్రీధర్‌రావులను ఎంపిక చేశారు.

చేవెళ్ల : చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల చింటుకు పితృ వియోగం కలిగింది. చేవెళ్ల గ్రామానికి చెందిన రాంచంద్రయ్య(60) బ్రెయిన్ డెడ్‌తో మంగళవారం రాత్రి మృతిచెందారు. ఎమ్మెల్యే యాదయ్య బుధవారం చింటు రాంచంద్రయ్యకు నివాళులర్పించారు.

కడ్తాల్ : వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరిగేలా పంచాయతీ కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఐ గంగాధర్ అన్నారు. ఉత్సవ కమిటీలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వాహణపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

క్రైం కార్నర్

లాడ్జిలో వ్యక్తి మృతి

కొత్తూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రుహికా ఓయో లాడ్జిలో రమేశ్(37) అనే వ్యక్తి మృతిచెందాడని ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు. కేశంపేట మండలం సంగెం గ్రామానికి చెందిన రమేష్ సంగెం గ్రామపంచాయతీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం కొత్తూర్‌కు వచ్చిన రమేష్ లాడ్జిలో రూం తీసుకొని నిద్రించాడు. బుధవారం ఉదయం రమేష్ శవమై కనిపించాడని లాడ్జి నిర్వాహకులు తెలిపారు. అయితే, రమేష్ పడుకున్న చోటే మృతి చెంది ఉన్నాడని, మద్యం సేవించిడంతో గానీ, అనారోగ్యంతో గానీ మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రమేశ్ భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

నందిగామ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గిరిజన మహిళ మృతిచెందిన ఘటన నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధి చాకలిగుట్టతండా సమీపంలో బైపాస్ రోడ్డుపై బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నందిగామ మండలం తాటిగడ్డతండాకు చెందిన జటావత్ శాంతి(56) అయ్యప్పటెంపుల్ సమీపంలో కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తోంది. బుధవారం సాయంత్రం కూరగాయలు అమ్మి ఇంటికి తిరిగి వస్తూ రోడ్డు దాటే క్రమంలో చాకలిగుట్టతండా సమీపంలో బైపాస్ రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందింది. మృతదేహన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

కొత్తూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జేపీ దర్గా వద్ద బుధవారం బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అస్లాం(21) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడని స్థానికులు తెలిపారు. మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన అస్లాం బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కుటుంబ సభ్యులు మందలించారని వ్యక్తి ఆత్మహత్య

ఆదిభట్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తాగుడుకు బానిసైన వ్యక్తిని కుటుంబ సభ్యులు మందలించడంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్లకు చెందిన మహేందర్(28) ఆదిభట్ల టీసీఎస్‌లోని ఓక్లహోమ్ క్యాంటీన్‌లో పనిచేసేవాడు. అతడు మద్యానికి బానిస కావడంతో టీసీఎస్ క్యాంటీన్ నిర్వాహకులు పనిలోంచి తీసేశారు. దాంతో అతడు ఇంటి వద్దనే ఉంటూ మద్యం పూటుగా సేవించేడంతో కుటుంబ సభ్యులు మందలించారు. మనస్తాపానికి గురైన మహేందర్ బుధవారం ఇంట్లోని బాత్‌రూంలో ఉన్న హార్పిక్ తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

కడ్తాల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి, ఆలయాల వద్ద భక్తులకు వసతుల కల్పనకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పురాతన ఆలయాలను పునరుద్ధరించి పూర్వవైభవం కల్పించాలని కోరారు. మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని బుధవారం శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. మైసమ్మ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా, దర్శనీయ క్షేత్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, నాగులు, చంద్రశేఖర్ రెడ్డి, సుమన్ నాయక్, తదితరులు ఉన్నారు.

ఘనంగా దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న దశరథ్ నాయక్


జైపాల్‌యాదవ్‌తో కలిసి దశరథ్ నాయక్‌ను సన్మానిస్తున్న కేటీఆర్

కడ్తాల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. బీఆర్ఎస్, గిరిజన సంఘాలు, జేడీఎస్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజన, ప్రజా సంఘాల నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి దశరథ్‌నాయక్ కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. మండల కేంద్రంలో పలు చోట్ల మొక్కలు నాటి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రులలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, మమేశ్, శ్రీను, రమేశ్‌నాయక్, లోకేశ్‌నాయక్, వెంకటయ్య, బీచ్యనాయక్, అంజి, హరిచంద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు. దశరథ్ నాయక్‌కు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేశ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యంలు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

చేవెళ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి మాల చందు కోరారు. బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేవెళ్ల మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు నవీన్, వరుణ్, అభిరామ్, వరుణ్‌తేజ్, రాము, అల్తాఫ్, విష్ణువర్ధన్, అరవింద్, తదితరులు ఉన్నారు.

రైతుల పాలిట శాపంగా కాంగ్రెస్ పాలన

కందుకూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల పాలిట శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతోందని బీజేపీ జిల్లా నాయకులు జిట్టరాజేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కన్నయ్యగారి బాల్‌రాజ్‌లు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో మండలశాఖ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని, యూరియాను సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వందశాతం చేపట్టి, ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎం.వెంకట్‌రెడ్డి, ఎస్.భూమిరెడ్డి, రఘునందన్, కె.సుధాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.